# శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం

అనంతపురము - 515 003, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 19 - Issue. 4 - Spl. Edition - April 2022 - ISSN No. : 2456-4702

# ఆదర్శ సమాజ నిర్మాణంలో వ్యక్తులు, వ్యవస్థలు మరియు సాహిత్యం ప్రాధాన్యం

# The Predominance of Individuals, Systems, and Literature in the Construction of an Ideal Society

## అంతర్జాల జాతీయ సదస్సు

తేది : 29 & 30 ఏప్రిల్ 2022

నిర్వహణ :

## సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ

## CENTRE FOR STUDY OF SOCIAL EXCLUSION

Scanned with CamScanner

## Contents (విషయ సూచిక)


1. ఆదర్శ సమాజ నిర్మాణంలో సాహిత్యం పాత్ర - డా॥. వెల్దండి శ్రీధర్ 28
2. ఆధునిక సమాజ నిర్మాణం - గురజాడ సాహిత్య కృషి - డా॥. జెన్నె యోగీశ్వరనాయుడు 32
3. ఆదర్శ సమాజ నిర్మాణం - నీతి కథల పాత్ర - డా॥. బాశెట్టి లత 35
4. స్త్రీవాద కవిత్వం - సాంఘిక చైతన్యం - డా॥. కొయ్యా శ్రీనివాసులు 38
5. ఆదర్శ సమాజ నిర్మాణంలో ఎ.ఎ. నాగేంద్ర కవిత్వం - డా॥. బత్తల అశోక్ కుమార్ 42
6. రాచపాలెం గారి రెండు ప్రపంచాలు కావ్యం - సామాజిక సంస్కరణ - డా॥. ఎ. ఎ. నాగేంద్ర 47
7. ఆదర్శ సమాజ నిర్మాణంలో జాతీయతా భావస్ఫోరక సాహిత్యం - కప్పల శ్రీరాములు 51
8. పల్లేటి నాటకాలు - మత సామరస్యం - డా॥. కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి 55
9. ఆదర్శ సమాజ నిర్మాణంలో కవులు రచయితల పాత్రికేయుల పాత్ర - ప్రత్తిపాటి సుభాషిణి 59
10. ఎం.వి.ఆర్. శంఖారావం వ్యాస సంపుటి - సామాజిక పరిశీలన - యస్. గంగాధర రెడ్డి 62
11. నీలవేణి కథల సంపుటి - సామాజిక అంశాలు - డా॥. సింగర వాణి 68
12. ఆంధ్ర మహాభారతం - సామాజిక శ్రేయస్సు - వంకం భాస్కర్ 71
13. ఆదర్శ సమాజ నిర్మాణంలో సాహిత్యపు పాత్ర - డా॥. నేమాని శారద 74
14. ఆదర్శ సమాజ నిర్మాణంలో భాగంగా-భారతదేశం జానపద కథకి పుట్టినిల్లు - డా॥. కడివెండి మమత 77
15. ఆదర్శ సమాజ నిర్మాణంలో కవి, రచయిత మరియు అష్టావధాని "పద్మశ్రీ" డాక్టర్ ఆశావాది ప్రకాశరావు గారి కృషి - డా॥. ఆశావాది సుధామ వంశి & - ఆశావాది శశాంకమౌళి 81
16. ఆదర్శ సమాజ నిర్మాణం స్త్రీ వాద కథ - డా॥. యు. ఝాన్సీ 86
17. ఆదర్శ సమాజ నిర్మాణం - ఆధునిక తెలుగు కవిత్వం పాత్ర - పల్లా కృష్ణ 93
18. ఆదర్శ దళిత సమాజ నిర్మాణంలో "మాదిగోడు" కథా రచయిత నాగప్పగారి సుందరరాజు కృషి - డా॥. భీమినేని శివసాయి ప్రసాద్ 97
19. డా॥. పతికి రమేష్ నారాయణ 'ఎర్రని ఆకాశం'-ఆదర్శ సమాజ నిర్మాణ భావనలు - కనుమల మునిస్వామి 101
20. విద్వాన్ చొప్ప వీరభద్రప్ప "బాలసాహిత్యం" - ఆదర్శ సమాజం - బసినేని శ్రీనివాసులు 106
21. ప్రపంచానికే ఆదర్శం భారతదేశ ఆతిథ్యం - కే.హరీష్ కుమార్ 113
22. ఆదర్శ సమాజ నిర్మాణంలో 'రక్తస్పర్శ' కవుల కవిత్వానుశీలన - భూక్యా కాశీరామ్ 116
23. ఆదర్శ సమాజ నిర్మాణంలో దేవులపల్లి కృష్ణమూర్తి - నవలానుశీలన - జాగర్ల మహేందర్ 120




Scanned with CamScanner

BHAVAVEENA Spl. Issue
Vol. 19, Issue. 4, April 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 · RNI No. APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ఆదర్శ సమాజ నిర్మాణంలో సాహిత్యపు పాత్ర

- డా. నేమూరి శారద, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.వి.యస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ), విశాఖపట్నం

సమాజానికి, సాహిత్యానికి అవినాభావ సంబంధం వుంది. వీటిని విడదీయడం కష్టం. సాహిత్యం లో ప్రతిబింబించేది సమాజం లో వున్నదే. "సాహిత్యం అంటే మానవుణ్ణి గూర్చిన అధ్యయనం" అంటాడు గోర్కీ. సమాజ హృదయమే సాహిత్యమంటాడు.

ప్రాచీనయుగం నుండి ప్రపంచ సాహితీకారుల, విమర్శకుల, తత్త్వవేత్తల అభిప్రాయాలను బట్టి సమాజానికి సాహిత్యానికి వున్న గాఢమైన సంబంధం విస్పష్టమవుతుంది. కాబట్టే ఆదర్శ సమాజం రూపొందాలంటే అందులో సాహిత్యపు పాత్ర అనివార్యమవుతుంది.

## ఆదర్శ సమాజం అంటే :

స్వయం సమృద్ధి కలిగిన ఆరోగ్యవంతమైన, శాంతియుతమైన సమాజం, ఆదర్శ సమాజం. సమన్యాయం, సమాన హక్కులు, బాధ్యతలు, మతతత్త్వం లేని, లింగ వివక్షత, అంటరానితనం, అసమానతలు, రాజకీయ వివక్షతలు లేని సమాజం ఆదర్శ సమాజం. సర్వమత సమానత్వం, రాజకీయ హక్కులు, స్త్రీపురుష అసమానత్వం లేకుండా, నిస్వార్థత్వం తో కూడిన మంచి మనుషులతో కూడిన, ప్రణాళికా బద్ధ ప్రభుత్వం, ఆరోగ్యంలో కూడిన, కాలుష్యం లేని పరిశుభ్రమైన పర్యావరణం కలిగిన క్రమశిక్షణ గల సమాజమే ఆదర్శ సమాజం.

## సాహిత్యం :

"సహితే సాహిత్యం". సాహిత్యం ఒక విశిష్ట సృష్టి. సమాజాన్ని వివిధ కోణాలనుండి దర్శింపజేయగలిగిన విస్తృతమైన పరిధి సాహిత్యానికి వుంది. సాహిత్యపు ప్రయోజనం విశ్వశ్రేయమని విషయాన్ని మన ప్రాచీనాలంకారికులు నొక్కి వక్కాణించారు. సాహిత్యాన్ని

సమానంగా పనిచేస్తాయి. దేశ, కాలాలను బట్టి, వ్యక్తుల బట్టి నీతులు, ధర్మాలు మారవచ్చు. కానీ విశ్వ సాహిత్య మంతా ఏదోఒక సిద్ధాంతానికి, నీతికి కట్టుబడి వుంటుంది. సమర్థుడైన రచయితకు ఈ సమాజం పై అవగాహన వుంటుంది. సమాజంలోని అస్తవ్యస్తతకు కారణాలు, వాటిని అధిగమించాల్సిన ఆవశ్యకతను గూర్చి సమర్థుడైన ప్రతీ రచయితా తన రచనలో ప్రతిఫలిస్తూనే వుంటా సాహిత్యంలో రచయిత ప్రతిపాదించిన సిద్ధాంతా మానవత్వాన్ని నిరూపించి అటువంటి రచనే కాల అధిగమించి నిలుస్తుంది. ఉత్తమ సాహిత్యాన్ని చది సహృదయుడైన పాఠకునికి కేవలం ఆనందానుభ మాత్రమే గాక, మేధో వరమైన అనుభూతిని కు పొందుతాడు. సాహిత్యపు దృక్పథం ఉత్తమమై అయినపుడు అది పాఠకుని బుద్ధిని కూడా ప్రభా చేస్తుంది. రాంభట్ల కృష్ణమూర్తి గారు రచనా స్వరూప స్వభావాన్ని వివేచిస్తూ యిలా అన్నారు. "ఏకళలో సుందరత, వాస్తవికత, దార్శనికత అనేవి త్రివేణీ సంగ లాగ ముప్పేటగా వుంటాయి. అయితే అంద సుందరత ముమ్మొనగ వుంటుంది. ఆ తరు వాస్తవికత వస్తుంది. దార్శనికత సరస్వతి లాగ అంత నిగా వుంటుంది. సుందరత వల్ల కలిగేది ఆనం వాస్తవికత వల్ల కలిగేది జగదవగాహన - దార్శ ప్రపంచ దృక్పథాన్ని కలిగిస్తుంది. ఈ విధంగా ఉ సాహిత్యం సమాజంలోని వ్యక్తులను ఉత్తమ పౌరుల తీర్చిదిద్దుతుంది. వ్యక్తులు కలిస్తే సమాజం. ఉ పౌరులు కలిగినదే ఆదర్శ సమాజంగా రు దిద్దుకొంటుంది.

## భారతీయ సాహిత్యం :

మన భారతీయ సాహిత్యాన్ని పరిశీలిస్తే ప్రా సాహిత్యం ప్రజల ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు అనంత

Scanned with CamScanner

ధర్మబోధ దాని నుండి భౌతిక జీవిత పరిశీలనకు చేరుకుంది. క్రమేపీ సాహిత్యం లౌకిక జీవితం వైపు పయనించి సమకాలీన సమాజాన్ని పరిశీలించి దానిలోని లోపాలను పాఠకులముందు వుంచడం నేర్చుకుంది. ఆదర్శ సమాజం రూపొందాలంటే ముందు సమాజంలోని వ్యక్తులు ఆదర్శ పౌరులుగా మారాలి. దారిలో నైతిక పరమైన, రాజకీయ పరమైన, ఆర్థిక పరమైన, సాంస్కృతిక పరమైన అవగాహనలను కలిగించి ఒక పరిపూర్ణ మానవునిగా రూపొందిచాలి. మన భారతీయ సాహిత్యం చాంత్రక, రాజకీయ, సామాజిక, నైతిక, మనస్తత్వ అంశాలను కూడా స్పృశిస్తు ఒక ఆదర్శ సమాజనిర్మాణానికి తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తూనే వుందనేది నిర్వాదాంశం.

భారతీయ సాహిత్యం లోనే అత్యంత ప్రాచీనమైనది ఋగ్వేదం. అపౌరుషేయాలైన మన వేదాలలోనే ఆదర్శ సమాజానికి కావలసిన కట్టుబాట్లు, నిబంధనలు వున్నాయి. వేదాలనాటి సాంఘిక జీవన విధానంలో సుస్థిర కుటుంబ వ్యవస్థ, స్త్రీపురుష సమానత్వం, కళాపోషణ సుస్థిర సమాజ నిర్మాణం వంటి అనేక ఆదర్శ భావనలు కన్పిస్తాయి. మానవ జీవనాన్ని ప్రభావితం చేసే ధర్మార్థ కామ మోక్ష సంబంధమైన అంశాలు ప్రమాణీకరించబడ్డాయి.

ఋగ్వేదంలో..

"సమానీన ఆకూతి : సమాని హృదయానివ : ॥
సమాన మస్తువోమనో యధావసు సహాసతి ॥"

అనగా మనందరి ఆశలు., హృదయాలు ఒకటి కావాలి. ఆలోచనలు ఒకే త్రాటి పై నడవాలి. అందరం ఒకటై మంచి స్నేహితులుగా వుండాలి అనే విశ్వమానవ సౌభ్రాతృత్వభావనను చాటుతుంది.

శుక్లయజుర్వేదంలో..

"న చర్మణో నరక్తస్య నమాంసస్య నచాస్తిన : ।
నజాతిరాత్మనో జాతి వ్యవహార : ప్రకల్పిత : ॥

జాతి అనేది చర్మానికి లేదు, రక్తానికి లేదు, మాంసానికి లేదు, ఎముకలకు లేదు, ఆత్మకు లేదు, వ్యవహార నిమిత్తం కల్పించబడినది అని సర్వమానవ సమానత్వాన్ని ప్రతిపాదిస్తోంది.

ఆర్షవాఙ్మయంలో వేదాల తరువాత ఉపనిషత్తులు మానవ జాతి జీవన విధాన సరళిని బోధించడం జరిగింది. సమాజ క్రమశిక్షణకు ఈ వాఙ్మయంలో అనేక విధులు, నిషేధాలు కనిపిస్తాయి.

"తేన త్యక్తేన భుంజీథా మాగృధ: కస్య స్విద్ధనమే" ।
(ఈశో పనిషత్ - 1,1-పుట 53)

ఈశ్వరుడు త్యజించినదే అనుభవించు. అన్యుల ధనం ఆశింపకు.

"సత్యమేవ జయతి "
(ముండకోపనిషత్ 3-1-6 పుట 198)

సమాజాన్ని ధర్మపథంలో నడిపించుటలో మన ప్రాచీన సాహిత్యం తన బాధ్యతగా స్వీకరించింది. ధర్మ విరుద్ధమైన పనులు చేయరాదని ప్రాచీన కవులు తమ కావ్యాల ద్వారా సమాజానికి సందేశమిచ్చారు.

రామాయణం :

ఇతరుల భార్యలను అపహరించుట పాపమని, ప్రాణాంతకమని బోధించటానికే సీతారాముల కథ, వాలి సుగ్రీవుల కథలు.అంతేకాక రామరాజ్యం అంటి ఆదర్శ రాజ్యం అనే భావన నేటికీవుంది.

మహాభారతం :

అన్నదమ్ముల ఆస్తులను అపహరించడం వినాశ హేతువుగా ఉద్బోధిస్తుంది. అంతేగాక మంచి రాజ్యం కావాలంటే రాజు అనుసరించాల్సిన ధర్మాలను కూడా భారతం వివరిస్తుంది. సభాపర్వంలో నారదుడు - ధర్మరాజుకు రాజనీతిని ఉపదేశిస్తూ

"మఱియు నాస్తిక్యం బనృతంబు ప్రమాదం............
బరిహరింతి ? యని వాడిగిన నారదునకు ధర్మరాజిట్లనియె

(అం.మ.భా. - సభా-పు-56)

Vol. 19, Issue. 4, April 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 . RNI No. APTEL/2003/12253

నాస్తికత, అబద్ధాలాడటం, ఏమరుపాటు, సోమరితనం, అతికోపం, అతిదుఃఖం, జ్ఞానుల్ని గుర్తించకపోవడం, శుభకార్యాలు చేయకుండటం మొదలైన 14 రాజదోషాలను వదిలివేసావు కదా అని అడుగుతాడు. అంటే ఆదర్శరాజ్య రూపొందనలో ప్రభుత్వం కూడా ఏ విధంగా వుండాలనేది ముఖ్యం. సమర్థుడైన పాలకుడు వున్నప్పుడే రాజ్యం సుభిక్షంగా వుంటుంది. రాజ్య సుస్థిరత కూడా ఆదర్శ రాజ్య లక్షణం. ఆధునిక సాహిత్యం పరిశీలిస్తే కందుకూరి వీరేశలింగం పంతులు గారి వ్యవహారధర్మ బోధిని లో " వీరన్న - దొరయ్య అనే అన్నదమ్ముల మధ్య వ్యాజ్యం వస్తుంది. కేసు గెలవడం కోసం లాయరు దొరయ్యతో వీరన్న - దొరయ్యకు సోదరుడు కాడని మా వూళ్ళో వాళ్ళు దొంగసాక్ష్యం చెప్తే కేసు గెలుస్తామంటాడు. అప్పుడు దొరయ్య ప్లీడరుతో మావూళ్ళో వాళ్ళు లక్ష వరాలిచ్చినా మేమిద్దరము అన్నదమ్ములు కామని పలుకరు అంటాడు. ఈ వాక్యం ఆకాలం నాటి సమాజంలోని ధార్మికత్వాన్ని సూచిస్తోంది.

గురజాడ : మతములన్నియు మాసిపోవును
జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును

అంతస్వర్గసుఖంబులన్నవి
యవని విలసిల్లున్ (ముత్యాలసరా...)

అంటూ సర్వమత సమానత్వాన్ని, సుఖప్రద... సమాజాన్ని ఆశించాడు. ఇలా చెప్పుకుంటూ... సామాజిక బాధ్యతను భుజాన వేసుకున్న సా... కొల్లలుగా సాగిపోతూనే వుంది.

## ముగింపు :

అయితే సమాజంలోని అందరూ సాహిత్యాన్ని... తారా ? చదివి మారతారా అంటే చెప్పలే... సాహిత్యాభిలాషులు ఏకాలంలోనైనా వుంటారు... సాహిత్యం సహృదయుడైన పాఠకుని మదిని ఆక... ఆదర్శ సమాజం నిర్మించాలంటే సమాజంల... ఒక్కరూఆదర్శవంతులు గా మారాలి. బిందువు, కలిసి సింధువు అయినట్లుగా ఆదర్శ వంతమైన... కలిసి ఆదర్శ సమాజం ఏర్పడుతుంది. ఈ... సమాజం ఏర్పడడంలో సాహిత్యం పాత్ర ఎంత... చెప్పలేము గానీ సమాజ వికాస దశల్లో దాని...

అది నిరంతరం పోషిస్తూనే వుంటుందనేది నిజం.

## ఉపయుక్త గ్రంధాలు :

1. మదాంధ్ర వచన ఋగ్వేద సంహిత - ఆచార్య దాశరథి రంగాచార్యులు గారు
2. సాహితీ జగతి - కాళూరి హనుమంతరావు
3. తెలుగు నవలలో సామాజిక చైతన్యం - డా॥ పి. సంజీవమ్మ
4. ఆంధ్ర మహాభారతం - తి.తి.దే
5. ప్రాచీనాంధ్ర కథా కావ్యాలు - నీతిబోధ - తెలుగు అకాడమీ

❖❖❖

Scanned with CamScanner